www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 20 ఆగస్టు 2025

ఆర్‌టిసి అభివృద్ధికి బాటలు వేయండి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఎపిఎస్‌ఆర్‌టిసి అభివృద్ధికి బాటలు వేయాలని మదనపల్లె ఆర్‌టిసి-1, 2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్‌వలి మంగళవారం అన్నమయ్య, చిత్తూరు జిల్లాల డిపిటిఒ రాము కోరారు. మంగళవారం చిత్తూరు డిపిటిఒ కార్యాలయంలో టిడిపి నాయకులు గిరీష్ కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతో రామును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగూర్‌వలి మాట్లాడుతూ రాము ఎంతో సమర్థవంతమైన అధికారి అని, రెండు జిల్లాల్లో ఆర్‌టిసిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. డిపోల అభివృద్ధికి ఆయన సూచనలు, సలహాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఆర్‌టిసిలో ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. త్వరలోనే రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మదనపల్లికి ఆహ్వానించామని, డిపిటిఒను సైతం మదనపల్లె పర్యటనకి రావాలని కోరామన్నారు. కలిసికట్టుగా పనిచేసి ఆర్‌టిసి అభ్యున్నతికి కృషిచేద్దామని డిపిటిఒ చెప్పారని పేర్కొన్నారు.

డేంజర్‌లో ఎంఆర్‌డి!

- జిజిహెచ్ రికార్డులకు నీటిచెమ్మ
- జిజిహెచ్ టాప్ నీటిగొట్టాలు మూసివేత
- ఏళ్ల తరబడి పారిశుధ్య పనులు చేపట్టని వైనం
- అధ్వాన పారిశుధ్యంపై అడ్మినిస్ట్రేటర్, ఆర్ఎంఒ ఆరా

రిమ్స్ ఆస్పత్రి టాప్‌లో భారీగా నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా ప్రభుత్వ సర్వజనాస్పత్రి డేంజర్‌జోన్‌లో నిలిచింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆస్పత్రి టాప్‌లో భారీగా వర్షపునీరు నిలిచింది. కొన్నేళ్లుగా జిజిహెచ్ టాప్ ముందు భాగంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించని నేపథ్యంలో నీటి సరఫరా ద్వారాలకు కుళ్లిన చెత్తాచెదారంతో మూతబడ్డాయి. ఫలితంగా జిజిహెచ్ టాప్‌లో నిలిచిన వర్షపు నీరు చెలిమను తలపించింది. మెడికల్ రికార్డు డిపార్టుమెంట్ గదిలోనికి నీటి చెమ్మ భారీగా చేరుకుంది. ఫలితంగా వేలాది మెడికల్ రికార్డులను నీటి చెమ్మ గండం ఏర్పడింది. మంగళవారం ఎంఆర్‌డి డిపార్టు మెంట్ నిర్వాహకులు చెమ్మగిల్లిన మెడికల్ రికార్డుల సమాచారాన్ని జిజిహెచ్ ఆర్ఎంఒ శ్రీనివాసులకు అందజేశారు. ఆర్ఎంఒ జిజిహెచ్ టాప్ ముఖభాగం తాళాలు తెప్పించుకుని తెరిచి భారీగా నిలిచిన నీటి చెలిమను పరిశీలించారు. జిజిహెచ్ డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేషటర్ రంగస్వామికి సమాచారాన్ని అందజేశారు. అడ్మినిస్ట్రేటర్ నీటిచెలెమ తరహా నీటి నిల్వను పరిశీలించి, పారిశుధ్య పనుల ఇన్‌స్పెక్టర్ ఎవరని, ఎక్కడకు వెళ్లాడని, ఏమి పనులు చేస్తున్నారని ఆరాతీశారు. జిజిహెచ్ పారిశుధ్య ఇన్‌స్పెక్టర్ ఆగమేఘాలపై నీటి చెలెమలోకి దిగి, నీటిసరఫరా ద్వారాల దగ్గర ఆకులు, అలుమలతో కుళ్లిన, భారీగా వర్షపు నీటి తరలింపు రంధ్రపు గొట్టాలకు అడ్డంగా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. గంటపాటు శ్రమించినప్పటికీ నీటి నిల్వలు తరగని పరిస్థితి నెలకొంది. జిజిహెచ్ అడ్మినిస్ట్రేషన్ ఆవరణలోనే ఇటువంటి పరిస్థితి ఉంటే మిగిలిన ప్రాంతాల్లో పారిశుధ్యం ఎలా ఉందో అనే సందేహాలు వ్యక్తమవుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికైనా జిజిహెచ్ పాలనా యంత్రాంగం పారిశుధ్య పనుల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రైతులకు న్యాయం చేయండి

- సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

భూ రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భూ రికార్డులను సరిచేసి రైతులకు న్యాయం చేయాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల శుద్ధి కార్యక్రమం (ఎఫ్‌పోలర్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్)లో భాగంగా చల్లా కళ్యాణి మంగళ వారం పోతబోలు గ్రామ పంచాయతీ పరిధిలో భూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరికీ న్యాయం జరిగేలా భూ రికార్డులను సరిచేసి, రీసర్వే పూర్తి చేసి, ఎఫ్ పోలర్ రికార్డుల ప్రకారం సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ దిశగా అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం కొన్ని సర్వే నంబర్లను పరిశీలించి, అధికారుల పనితీరును గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజల సమస్యలను విని, రైతులకు తక్షణ పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్, తహశీల్దార్ కిషోర్‌కుమార్‌రెడ్డి, డిటి వెంటకస్వామి, మండల సర్వేయర్, పంచాయతీ అండ్ రెవెన్యూ సెక్రటరీలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

సమాచారం తెలుసుకునే హక్కు అందరికీ ఉంది

- సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి ఎస్.ఎం.డి.హబీబుల్లా

సహ చట్టంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుసుకునే హక్కు ప్రజలందరికీ ఉందని రాయచోటి సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి ఎస్.ఎం.డి.హబీబుల్లా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో సమాచార హక్కు చట్టం-2005 పై రాయచోటి సహకార బ్యాంక్ ఉద్యోగులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సహకార అధికారిగురు ప్రకాష్‌రావు సూచనల మేరకు సమాచార హక్కు చట్టం-2005పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తమ వంతుగా ర్యాలీ నిర్వహి స్తున్నామన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ సంస్థలలో, కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుసుకునే హక్కును సమా చార హక్కు చట్టం కల్పించిందన్నారు. ఉద్యోగులు జవాబుదారీగా ఉండి ఈచట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరులకు సమాచారం పరిమితులకు లోబడి ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ప్రజలు కోరిన సమాచారం ఇచ్చినప్పుడే ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు పారదర్శకంగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. తద్వారా అధికారులలో జవాబు దారీతనం పెరుగుతుందన్నారు. చట్టాన్ని బాధ్యతగా అమలు చేసినప్పుడే అవినీతి, అక్రమాలు లేని సమాజం ఏర్పడుతుం దన్నారు. తెలిపారు. ప్రజలందరూ ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు మట్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అన్నమయ్య జిల్లా సహకార శాఖ ఉద్యోగులు, సహకార సంఘాల, రాయచోటి డిసిసి బ్యాంకు సిబ్బందితో సమావేశం నిర్వహించి సమాచార హక్కు చట్టం - 2005 పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్యామ్ ప్రకాష్, డిసిఎఒ ఆఫీస్ సూపరింటెండెంట్ కొండారెడ్డి, సంపత్, ఆడిటర్లు సురేష్ బాబు, ఇష్రత్, ప్రకాష్, రఘునాథరెడ్డి బ్యాంక్ చీఫ్ మేనేజర్ గంగాదర్, సబ్ డివిజన్ పరిధిలోని సొసైటీల సిఇఒలు పాల్గొన్నారు.

వేదిక భయం విడనాడాలి : 'యండమూరి'

మాట్లాడుతున్న యండమూరి వీరేంద్రనాథ్

ప్రజాశక్తి-మదనపల్లె

విద్యార్థులు వేదిక విడనాడి మాట్లాడాలని, ధైర్యంగా వేదికపై నిలబడగలిగితే, జీవితంలో ఎవరినైనా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసం వస్తుందని ప్రముఖ భారతీయ నవలా రచయిత, స్క్రీన్ రైటర్, దర్శకుడు యండమూరి వీరేంద్రనాథ్ పేర్కొన్నారు. మంగళవారం అంగళ్లు సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాపకశక్తిని పెంపొందించుకునే మార్గాలను ఉదాహరణలతో వివరించారు. ప్రతి ఒక్కరికీ అంతర్గత శక్తి ఉంటుందని దానిని వినియోగించుకోవాలంటే ముందుగా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. అంతర్గత, బహిర్గత సౌందర్యం రెండూ ముఖ్యమేనని అన్నారు. న్యూనత సంక్లిష్టతను వదిలేస్తేనే ఒత్తిడి దూరమవుతుందని అన్నారు. ఐశ్వర్యరాయ్ కావాలంటే అదృష్టం కావాలి, కానీ మదర్ థెరిసా కావాలంటే మంచి మనసే చాలని అన్నారు. విద్యార్థులకు ఇష్టపడి చదవాలని సూచిస్తూ పరీక్ష కోసం చదవకండి, పైకి రావడానికి చదవండని సూచించారు. టైమ్ మేనేజ్మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని చెప్పారు. బద్ధకంగా కాకుండా చురుకుగా ఉండాల న్నారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు యండమూరి సమాధానమిచ్చారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో-ఛాన్సలర్ ఎన్. ద్వారకానాథ్, వైస్ చాన్సలర్ (ఇన్‌చార్జి) డాక్టర్ సి.యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ చైతన్య నాయుడు

గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మండలంలోఇన సీతారామపురం గ్రామ ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని సర్పంచ్ ధరూరి చైతన్యనాయుడు పేర్కొన్నారు. మంగళవారం సీతారామపురం గ్రామ పంచాయతీలో గ్రామ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తన తండ్ర సుబ్బరాయుడు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం రూ.5 లక్షల సొంత నిధులతో ప్యూరిఫైడ్ వాటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో శుద్ధి నీటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి సర్పంచ్ కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే గ్రామంలో సిమెంట్ రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతులను ప్రజలకు అందించడంలో ముందు వరుసలో ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో సీతారామపురం గ్రామపంచాయతీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దరూరు నరసింహులు నాయుడు, టడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య, గ్రామ పెద్దలు నారా వెంకటేశ్వర్లు, ఎద్దలపల్లి లక్ష్మీనారాయణ, పోలి చెరువు నీటి సంఘం అధ్యక్షుడు నాగినేని నాగేశ్వర నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రమణ్యం నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ గొఱుగుంట్ల మల్లిఖార్జున నాయుడు, దగ్గుబాటి వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మదనపల్లె ట్రాఫిక్ సిఐగా గురునాథ్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె ట్రాఫిక్ సిఐగా గురునాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ట్రాఫిక్ సిఐగా పనిచేస్తున్న మోహన్‌కుమార్ రాయచోటికి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో సిఐ గురునాథ్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను వాహన చోదకులు విధిగా పాటించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా సహకరించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. షాపు నిర్వాహకులు రోడ్డును ఆక్రమించకుండా తమ షాపు పరిధిలోని వస్తువులను పెట్టుకోవాలన్నారు. దుకాణాల వద్ద కొంత పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

గురునాథ్‌కు బాధ్యతలు అప్పగిస్తున్న పూర్వ సిఐ మోహన్‌కుమార్

ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లు వితరణ

కంప్యూటర్లను అందిస్తున్న ఆర్ఎంఎం శ్యాంసుందర్

ప్రజాశక్తి-మదనపల్లె

స్థానిక సిటిఎం రోడ్డులోని ఐడిబిఐ బ్యాంక్ సిఎస్ఆర్ నిధులతో ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్లను మంగళవారం స్థానిక అవెన్యూ రోడ్డులోని హోప్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా ఆ బ్యాంక్ రీజినల్ ఆపరేషన్స్ మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టెక్నాలజీని ఉపయోగించు కునేందుకు తమ సంస్థ కంప్యూటర్‌ను అందించినట్లు తెలిపారు. కంప్యూటర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అనంతరం మేనేజర్ సురేష్ జొన్నలగడ్డ మాట్లాడుతూ తమ బ్యాంక్ వ్యాపార దృక్పథంతోనే కాకుండా సేవా రంగంలో కూడా ముందుంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు తమ సంస్థ ఆదేశాల ప్రకారం అమ్మచెరువు మిట్టమునిసిపల్ హైస్కూల్, వాల్మీకినగర్ మునిసిపల్ హైస్కూల్, చీకలబైలు జడ్‌పిహైస్కూల్, పెంచుపాడు జడ్‌పి హైస్కూల్, హోప్ హైస్కూల్ పాఠశాలలకు రూ.1.75లక్షలతో కంప్యూటర్లను అందించామని చెప్పారు. అనంతరం ఎంఇఒ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు వాటిని అందిపుచ్చుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసులు, అశోక్, హరినాథ్‌రెడ్డి, మోహన్‌నాయుడు, కరస్పాండెంట్ డేవిడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఆర్‌టిసి డిపో మేనేజర్ రమణయ్యపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు నేటి నాగేశ్వర, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్ మోహన్ డిమాండ్ చేశారు. ఉద్యాన కళాశాల విద్యార్థి కె.అభిషేక్ పై బస్ పాస్ రెన్యూవల్ విషయమై ఆర్‌టిసి ఉద్యోగి కిషోర్ దురుసుగా ప్రవర్తించాడని, బస్సు పాసులు, రెన్యువల్‌పై అదనపు వసూళ్లకు పాల్పడుతున్న ఆర్‌టిసి ఉద్యోగిపై విచారణ జరిపించాలని కోరుతూ మంగళవారం రాజంపేటకు వచ్చిన కలెక్టర్ శ్రీధర్ చామకూరిని స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్నమయ్య బస్ డిపో ఆవరణంలో అనేక లోటుపాట్లు ఉన్నట్టు ప్రచారంలో ఉందని అన్నారు. పార్సెల్ కొరియర్ కేంద్రంలో విద్యార్థుల బస్ పాస్ రెన్యువల్‌లపై అధికవసూల్లకు పాల్పడుతున్నారని, ఈ విషయాన్ని గతంలో కూడా డిపో మేనేజర్‌కు తెలియపరచినప్పటికీ చర్యలు తీసుకోలేదని కలెక్టర్‌కు వివరించినట్లు చెప్పారు. బస్ పాస్, బస్‌పాస్ రెన్యూవల్ కోసం వచ్చిన విద్యార్థుల నుంచి దాదాపుగా రూ.50లు పైబడి అధికంగా వసూలు చేస్తున్నారని అన్నారు. దీనికి సహకరిస్తున్న డిపో మేనేజర్ ఎం.రమణయ్యపై క్రమశిక్షణ చర్యలు కింద సస్పెండ్ చేయాలని కలెక్టర్‌ను కోరారు. బస్ రిజర్వేషన్లు, రిజిస్ట్రేషన్లు, సర్వీసులు అన్నీ కూడా ఒకే వ్యక్తికి కట్టబెట్టడంతో బస్టాండ్‌లో తన ఇష్టారాజ్యం అయిపోయిందని అన్నారు. గత 30 సంవత్సరాలుగా అతను అక్కడే ఉంటూ వ్యవహారాలన్నీ తానే నడుపుతున్నాడని పేర్కొన్నారు. డిపో మేనేజర్ నామమాత్రముగానే మిగిలిపోయారన్నారు. కలెక్టర్ స్పందించి ఇప్పటికే విచారణ కమిటీని నియమించామని, అతి త్వరలోనే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు పట్టణ నాయకులు పృథ్వి, సాదిక్, వెంకట మహేందర్ పాల్గొన్నారు.

24న టిటిసి థియరీ పరీక్ష

ప్రజాశక్తి - కడప అర్బన్

టిటిసి థియరీ పరీక్ష ఈనెల 24న నిర్వహించనున్నట్లు డిఇఒ షంషుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి 1:00 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు, 3.30 నుంచి 4.30 వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. మున్సిపల్ హైస్కూల్ మెయిన్ సెంటర్‌లో పరీక్ష ఉంటుందని తెలిపారు. వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఫొటో గుర్తింపు కార్డుతో గంట ముందు పరీక్ష సెంటర్‌కు చేరుకోవాలని తెలిపారు.



బహుమతి అందుకుంటున్న మధుసూదన్

ఫొటోగ్రఫీలో బిటి కళాశాల విద్యార్థికి ద్వితీయ బహుమతి

ప్రజాశక్తి -మదనపల్లె అర్బన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల డిఆర్‌సి మీట్‌లో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలలో మదనపల్లె బిటి కళాశసలకు చెందిన విద్యార్థి ద్వితీయ బహుమతి సాధించాడు. మంగళవారం పీలేరులోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కళాశాలల ఫొటోగ్రఫీ పోటీలలో మదనపల్లె బీసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బిఎస్‌సి (బోటని) చదువుతున్న విద్యార్థి ఎం.మధుసూదన్ ఈ ఘనత సాధించాడు. కళాశాల నుండి విద్యార్థులను తీసుకొని పీలేరుకు వెళ్లిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి సమక్షంలో ఐడి కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి చేతుల మీదుగా మధుసూదన్ బహుమతిని అందుకున్నాడు. మధుసూదన్‌ను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులందరూ ఆయా పోటీలలో కళాశాలకు ప్రాతినిధ్యం వహించి విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపల్ శ్రీదేవి ఆకాంక్షించారు. అదేవిధంగా బహుమతి సాధించిన విద్యార్థినిని తోటి విద్యార్థులు, అధ్యాపకులు అభినందించారు.

ఖాళీ పోస్టులకు నేటి నుంచి రాత పరీక్షలు

ప్రజాశక్తి - కడప: జిల్లా వ్యాప్తంగా కోర్టులలో వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు రాత పరీక్షలు ఈనెల 20 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆమె మీడియాతో మాట్లాడారు. పరీక్షలు కడపలోని శ్రీనివాస, కెఎస్ఆర్ఎం, కెఎల్ఎం, కెఒఆర్ఎం, అన్నమాచార్య, రాయచోటిలో శ్రీ సాయి, భాస్కర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో నిర్వహిస్తారని చెప్పారు. ప్రొద్దుటూరులో శ్రీ రాజేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలోనూ నిర్వహిస్తారని పేర్కొన్నారు. పరీక్షలు రోజూ మూడు షిఫ్ట్ లలో నిర్వహిస్తారని తెలిపారు. డ్రైవర్, టైపిస్ట్, కాపిస్ట్, స్టెనోగ్రాఫర్ పోస్టులకు స్కిల్ టెస్ట్ నిర్వహిస్తారన్నారు.

అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి

అన్నదానంలో ఉన్న తృప్తి ఎందులోనూ లేదు : మండిపల్లి

ప్రజాశక్తి-రాయచోటి

అన్నదానం ఉన్న తృప్తి ఎందులోనూ లేదని టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌ను మంగళవారం మధ్యాహ్నం టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు రూ.5లకే భోజనం అందించాలనే సదుద్దేశంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అన్న క్యాంటీన్లకు సహకారం అందించడంతోపాటు పేదలకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తోందని చెప్పారు. ఈ ట్రస్టు ద్వారా రాయచోటిలోని రెండు అన్న క్యాంటీన్‌కు ప్రతినెల దాదాపు రూ.3 లక్షల సహకారం అందిస్తూ పేదలకు ఉచితంగా అన్నదానం చేస్తోందన్నారు. కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచులు జిలానీబాషా, బాబురెడ్డి, టిడిపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - రాయచోటి అర్బన్

పురపాలిక పరిధిలో అనుమతులు లేని లేఔట్లు, క్రమబద్ధీకరణకు ఉద్దేశించిన లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీం (ఎల్ఆర్ఎస్-2020 సవరణలతో కొనసాగింపు-2025) అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి.రవి ఒక ప్రకటనలో కోరారు. జిఒ 134 ఉత్తర్వులను జులై 26న 2025న జారీ చేశారన్నారు. 2025 జూన్ 30కి ముందు రిజిస్టర్ అయిన అనధికార ప్లాట్లు, లే అవుట్‌లు ఈ పథకం కిందకు వస్తాయని పేర్కొన్నారు. ముందుగా రూ.10వేలు చెల్లించి మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిఒ వెలువడిన 90 రోజులలోపు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలంటూ కోరారు. జిఒలో ఉత్తర్వుల మేరకు 45 రోజులలోపు సొమ్మును చెల్లించిన వారికి 10 శాతం, తర్వాత చెల్లించిన వారికి ఫీజులో 5శాతం రాయితీ ఉంటుందన్నారు. 14 శాతం ఓపెన్ స్పేస్ ఛార్జీస్‌పై 50 శాతం రాయితీ ఇస్తారని తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్



మాట్లాడుతున్న సిఐ రాజారెడ్డి

పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు అధిక ప్రాధాన్యతనిస్తామని టూటౌన్ సిఐ రాజారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు కృషి చేస్తామన్నారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పటిష్టమైన చర్యలు చేపడుతామని అన్నారు. పట్టణంలో అపరిచితుల సంచారం, అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న సమాచారం అందించాలని కోరారు. పురప్రజలకు పోలీసులు స్నేహ పూర్వక వాతావరణంలో సేవలు అందిస్తూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. సైబర్ నేరాలు, ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

ప్రజాశక్తి-వీరబల్లి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కాంట్రాక్టర్ నాగూర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గడికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫ్యాన్లు వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో చదివానని తన వంతు సాయం చేయాలనే ఉద్దేశంతో 16 ఫ్యాన్లు వరకు పాఠశాలకు అందజేసినట్లు తెలిపారు. భవిష్య త్తులో పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు లోకేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు ఫ్యాన్లు కావాలని నాగూర్‌రెడ్డి అడగగా వెంటనే స్పందించారని అన్నారు. విద్యార్థులు దాతలు అందించిన సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి..

నిమ్మనపల్లె: రాచవేటివారిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఎన్ఆర్ఐ రాటకొండ శ్రావణి విద్యాసామగ్రిని స్థానిక సర్పంచ్ సుబ్రమణ్యం, టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌జె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తూ పి4 (కార్యక్రమాన్ని తీసుకు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుం బాలను గుర్తించి ఆర్థికంగా, సామాజికపరంగా, విద్యాపరంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల ద్వారా పేద కుటుం బాలకు చేయూతన అందించాలని పిలుపునిచ్చిందని అఅన్నరు. విదేశాలలో స్థిరపడిన రాటకొండ శ్రావణి రాచివేటివారిపల్లె గ్రామంలోని గుండ్ల బురుజు, బొంతావారిపల్లి, దిగువ మాచిరెడ్డిగారిపల్లె, ఎగువ మాచిరెడ్డిగారిపల్లెలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, ప్యాడ్లు వంటి విద్యా సామగ్రి అందించి వారికి అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ నారాయణ, టిడిపి నాయకులు మల్లికార్జున, వీరభద్ర, కొండా వేణుగోపాల్, శివకృష్ణ, పిల్లి రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు సహకరించాలి

ప్రజాశక్తి-రామాపురం

గ్రామంలో ఇంటి ముందు చెత్త సేకరణ బండి వచ్చినప్పుడు పొడి చెత్త, తడి చెత్త విడివిడిగా అందజేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకోవడంలో భాగస్వాములు కావాలని గ్రామ పంచా యతీ కార్యదర్శి ఓబులమ్మ పిలుపునిచ్చారు. మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామపంచాయతీ సచివాలయ పరిధిలో ఆమె చెత్త సేకరణ బండి వెంబడి గ్రామాల పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన ఇంటిని, మన వీధిని, మన గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆదర్శవంత తీర్చిదిద్దు కుందా మని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో ఆమె వెంట నల్లగుట్టపల్లి సచివాలయ గ్రీన్ అంబాని డర్స్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు పనిభారం తగ్గించాలి

ప్రజాశక్తి-కలికిరి : ఉపాధ్యాయులకు బోధనేతర పనులు గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ రకాల ఆన్‌లైన్ పనులు పెరిగిపోయాయని, విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్ఎ-1 పరీక్ష విధానం పెద్ద ప్రహసనంగా మారిందని, ఈ పని భారం బోధనకు తీవ్ర ఆటంకం కలిగిస్తోందని అన్నారు. ఈ ఉపయోగం లేని విధానాలని వెంటనే ప్రభుత్వం ఉపసం హరించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలల కాలం గడిచేలోపే, విద్యార్థుల ప్రవేశాలు, పుస్తకాలు, సమవస్త్రాలు, బూట్లు, బెల్టులు, బ్యాగులు పంపిణీలు చేసి వాటికి పిల్లల చేత, తల్లిదం డ్రుల చేత బయోమెట్రిక్ వేయించడం, మెగా పేరెంట్స్ మీటింగ్ జరపడం, వాటిని ఆన్‌లైన్ చేయడం, యోగా డే నిర్వహించడం వాటిని ఆన్‌లైన్‌లో ఉంచడం వంటి పనులతో బోధనకు తీవ్ర అంతరాయం కలిగిందని పేర్కొన్నారు. ఈ విషయమై ఆలోచించి అసంబద్ధ విధానాలను, పని భారాన్ని పూర్తిగా తగ్గించాలని డిమాండ్ చేశారు.

వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

ప్రజాశక్తి - నందలూరు : వినాయక చవితి సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో వినాయకుని మండపాలను ఏర్పాటు చేసుకు నేందుకు ముందస్తుగా పోలీసులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ నెల 27 వ తేదీ న వినాయక చవితి పండుగ సందర్భంగా తమ గ్రామాల యందు వినా యక విగ్రహాలను పెట్టుకోవాలనుకున్న ఆయా గ్రామా ల ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు తమ ఆదార్ కార్డుతో పోలీసుస్టేషన్‌కు వచ్చి అప్లికేషన్ తీసుకొని సమాచారం ఇచ్చి పర్మిషన్ తీసుకోవాలని అన్నారు.

లయన్స్ క్లబ్ అభయ అధ్యక్షుడిగా సుబ్రమణ్యం నాయుడు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మదనపల్లె లైన్స్ క్లబ్ అభయ అధ్యక్షుడిగా పి.సుబ్రహ్మణ్యనాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక దేశాయ్ ఫంక్షన్ హాలులో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి అభయ చైర్మన్ సివి భానుమూర్తిరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. అనంతరం నూతన కార్యవర్గాన్ని చైర్మన్ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యంనాయుడుతో పాటు ఉపాధ్యక్షులు సాయి శేఖర్, కార్యదర్శి సుధాకర్ రెడ్డి, సభ్యులు శ్రీనివాసులు, తెట్టు చిన్నరెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, సంతోష్ కుమార్, బి.వి రమణ, నారా రెడ్డప్ప లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు సన్మానించారు.

మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) రాజంపేట

O.S.No : 202/2023

పోలిన మణికుమార్ S/o జయరామయ్య, R/o జెట్టివారి పల్లె(గ్రా), నగిరిపాడు (పోస్టు), చిట్వేలి మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్. ...వాది

V/s

పోలిన రేణుక, W/o మణికుమార్ R/O S.V.నగర్, రాజంపేట టౌన్ & మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్. ...ప్రతివాది

సమను

పై దావాలో పిటీషనర్/ వాది, దావా షెడ్యూలు ఆస్తి పైన భాగ పరిష్కార నిమిత్తమై షెడ్యూలు ఆస్తిని రెండు సమభాగాలుగా వేరు చేసి అందులో ఒక భాగమును వాదికి చెందులాగున ప్రిలిమినరీ డిక్రీ దయచేయుటకు గానూ.. అలాగే ప్రతివాది సదరు డిక్రీని ఆమోదించని యెడల ఫైనల్ డిక్రీ ద్వారా భాగ పరిష్కారము చేసుకొనులాగున డిక్రీ దయ చేయమని పై కోర్టు నందు వాది, పై దావా దాఖలు చేసియున్నారు. ఇందు విషయమై మీకు ఎలాంటి అభ్యంతరములు ఉన్నయెడల 28.08.2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు నేరుగా హాజరై మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. అట్లు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By order of the court//

A. వెంకటరామరాజు, B.Com., B.L.,
న్యాయవాది,
రైల్వే కోడూరు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ

బాధితులకు పౌష్టికాహార కిట్లను అందిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని 15 మంది క్షయవ్యాధి గ్రస్థులకు రెడ్డిసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పౌష్టికాహారకిట్లు అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బాధితులకు అందించినట్లు చెప్పారు. ఒక్కో పౌష్టికాహర కిట్‌లో కిలో బెల్లం, అరకిలో శనగ గింజలు, రెండు కిలోలు గోధుమ పిండి, కిలో రాగి పిండి, అర కిలో నూనె, అర కేజీ కంది పప్పు, అరకిలో శనగలు రూ. 500 విలువ గల సరుకులు ఒక నెలకు గాను అందించినట్లు చెప్పారు. ఆరు నెలల పాటు రోగులకు అందిసున్నట్లు రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు కృష్ణ కుమారి, దొరబాబురెడ్డి అన్నారు. డాక్టర్ పవన్‌కుమార్ మాటాడుతూ టిబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా 2027 సంవత్సరానికి టిబి రహిత భారత్ నిర్మించాడానికి రెడ్డి సంక్షేమ సంఘం ముందుకు రావడం చాలా సంతోషం ఉందన్నారు. టిబి రోగులు ఈ పౌష్టికహార కిట్టు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డాక్టర్ కావ్య గంధ మాట్లాడుతూ దాతలు ఇలా ముందుకు వచ్చి పౌష్టికహార కిట్స్ అందచేయడం హర్షనీయమని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ భానుప్రియ, రెడియో గ్రాఫర్ రమణ, సి. హెచ్‌సి. సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌ను కలిసిన రామస్వామిరెడ్డి

ప్రజాశక్తి-సుండుపల్లి

రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాధరెడ్డి సోదరుడి కుమారుడు వివాహ రిసెప్షన్ హాజరైన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మండల వైసిపి కన్వీనర్ రామమస్తాన్ కలిశారు. మండ లంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇబ్బందులు ఎదురైన పార్టీ పటిష్టతకు కృషి చేయాలని చెప్పారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరించుకుందామని అన్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి , నాయకులు రహిమాన్ ఖాన్, మధుసూదన్ రెడ్డి, కొల్లూరు పాల్గొన్నారు.

వై.ఎస్.జగన్‌తో మాట్లాడుతున్న రామస్వామిరెడ్డి

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

రోగులకు సూచనలు ఇస్తున్న డాక్టర్ మనీషా

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని తాటికుంటపల్లి పంచాయతీ కొత్తపల్లి, సీతంపేటలో గ్లోబల్ ఫౌండేషన్ ఆఫ్ గుడ్ నైబర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరంలో వంద మందికి వైద్యం సేవలు అందించినట్లు సంస్థ ఎఫ్ఐఒ నాగేశ్వర్ తెలపారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మనిషా 50 మంది మహిళలకు, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి మందులను అందించారు. డాక్టర్ మనిషా మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, ఇంటి ఆవరణంలో నీటి నిల్వలు లేకుండా చూసుకో వాలన్నారు. పరిసరాలు శుభ్రంగా లేకపోతే దోమలు విజృంభించి మలేరియా, డెంగీ వంటి విష జ్వరాలను కలిగిస్తాయని అన్నారు. వర్షాల ప్రభావంతో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్న గ్రామాలకు వెళ్లి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ వర్కర్ శ్రీదేవి, వైద్య సిబ్బంది గుడ్ నైబర్స్ సంస్థ కో-ఆర్డినేటర్ బాబు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎపిఎం

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని మహిళా సంఘాల సభ్యులు స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఎజిఎం సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్త్రీశక్తి భవన్లో సీసీలు సంఘమిత్రలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి రూ.7.4కోట్లు రుణాలు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇప్పటివరకు 96 లక్షలు రుణాలు ఇచ్చామన్నారు. మండలంలో ఎ గ్రేడ్‌లో ఉన్న విఒలకు రూ.75 లక్షలు, బి గ్రేడ్ రూ.65 లక్షలు, సి గ్రేడ్‌లో ఉన్నవారికి రూ.55 లక్షలు రుణాలు ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సభ్యులు సద్వినియోగం చేసుకునే విధంగాసిసిలు, సంఘమిత్రలు వారికి పూర్తి అవగాహన కల్పించాని సూచించారు. రుణాలు సకాలంలో తిరిగి చెల్లిస్తే భవిష్యత్తులో మరింత పెద్ద మొత్తంలో రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటివరకు 95శాతం రుణాలు తిరిగి చెల్లిస్తున్నారని ఇంకా ఎక్కువ శాతం పెంచేందుకు చొరవ చూపాలి అన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి తమ సహకారం ఎప్పుడూఉంటుందని అన్నారు. సంఘాలు కూడా తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తే మరింత రుణ సౌకర్యం పొందేందుకు వీలుంటుందన్నారు. సమావేశంలో ఎపిఎం గంగాధర్, శ్రీనిధి మేనేజర్ అమరావతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎజిఎం సంతోష్‌కుమార్

రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు

వరి సాగులో యాజమాన్య పద్ధతులు : ఎఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

వరి సాగులో యాజమాన్య పద్ధతులను తప్పక పాటించాలని మండల వ్యవసాయ అధికారిని మంజుల పేర్కొన్నారు. మంగళవారం రెడ్డివారిపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆర్ఎఆర్ఎస్ తిరుపతి నుంచి శాస్త్రవేత్తలు కె.విశ్వనాథ్, బి.సంధ్యారాణి, కలికిరి కెవికె నుంచి ఎ.శ్రీనివాసులు, సోమ శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు వారు పలు సూచనలు చేశారు. రైతులు ఖరీఫ్ సీజన్‌లో అధికంగా వరి సాగును చేపడుతున్నారని తెలిపారు. వరి సాగు చేసే రైతులు అధికా రుల సూచనల మేరకు మెలకువలను పాటించాని చెప్పారు. యాజమాన్య పద్ధతులను తప్పక పాటిస్తే అధిక దిగుబడులను సాధించ వచ్చని సూచించారు. వరిలో సాధారణంగా కాండం తొలిచే పురుగు బెడద అధికంగా ఉంటుందన్నారు. కాండం తొలిచే పురుగు నివారణకు క్లోరి వైరిపాస్ 2 నుంచి 5 గ్రాములు లేదా ఎసినేట్ 1.5 గ్రాములు లేదా కార్బోహైడ్రిడ్ క్లోరైడ్ 2 గ్రాములను లీటరు నీటిలో కలిపి వరి పైరుకు పిచికారి చేసుకోవాలన్నారు. కార్బో ఫ్యూరాన్ గుళికల మందును వాడవచ్చని అన్నారు. ప్రస్తుతం వరి నాట్లు వేస్తున్న రైతులు కాలి బాటలను వదలాలన్నారు. తద్వారా పంటకు సరిపడా గాలి వెలుతురు అందుతుం దన్నారు. వరి పంటకు మందులను పిచికారి చేసుకోవటానికి, ఎరువును చల్లుకోవడానికి వీలుగాను ఉంటుం దన్నారు. తగిన మోతాదులోనే ఎరువులను వాడాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

వైసిపి శ్రేణుల అరెస్టు అన్యాయం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : మద్యం అక్రమ కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కాలినడకన శ్రీవారి దర్శనానికి వెళ్తున్న వైసిపి శ్రేణులను పోలీసులు అరెస్ట్ చేయడం అన్యాయమని యువనేత హర్షవర్ధన్ రెడ్డి మండిపడ్డారు. ఎంపీ అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ వైసిపి రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, విద్యార్థి సంఘం నాయకులు పీలేరు నుంచి తిరుమలకు పాదయాత్ర చేస్తుంటే చంద్రగిరి పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పాస్‌పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా,రాయచోటి టౌన్, మండలం అలిమా బాధ్ వీధి, డోర్ నెం.31/9లో నివాసం ఉంటున్న షేక్.ఖాజాబీ భర్త కొలిమి జా బీవుల్లాకు చెందిన ఓ రిజనల్ పాస్‌పోర్ట్ ఈనెల 6 వ తేదీన రాయచోటి అర్‌టిసి బస్టాండ్ నాకు చెందిన ఒరిజినల్ పాస్పోర్ట్ నెంబర్ **S7098522** పోయినది. ఎవరికైనా దొరికినచో పై చిరునామాకు గాని 8919392791 మొబైల్ నెంబర్‌కు గాని తెలుపగలరు.

అధికారులకు సూచనలు ఇస్తున్న ఎంపిడిఒ రమేష్‌బాబు

స్వామిత్వ సర్వేను పూర్తి చేయండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

మండలంలో చేపట్టిన స్వామిత్వ సర్వేను పూర్తి చేయాలని ఎంపిడిఒ రమేష్ బాబు పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. మండలంలో స్వామిత్వ సర్వే వెనుకబడి ఉందని వెంటనే పంచాయతీ కార్యదర్శులు సర్వేలో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు నిమ్మనపల్లె, సామకోట వారి పల్లె, తవళం, అగ్రహారం గ్రామాలలో మాత్రమే సర్వే పూర్తయిందని అన్నారు. ఇంకా రెడ్డివారిపల్లె, రాచవేటి వారిపల్లె, బండ్లపై, ముష్టూరు, కొండయ్యగారిపల్లె, వెంగంవారిపల్లె గ్రామా లలో స్వామిత్వ సర్వేను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే మండ లంలోని సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తరలించి ఎరువును తయారు చేయాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం పంచాయతీ కార్యదర్శుల బాధ్యత అని తెలిపారు. పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు అధికారుల సమీక్ష ఉంటుందని, అందుకు తగ్గట్టుగా వారి గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ క్రమం తప్పకుండా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఇంజనీర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపును పునఃపరిశీలించాలి

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధి లోని విభిన్న ప్రతిభా వంతులకు పెన్షన్ తొలగింపుపై నోటీసులు అందిం చడంపై విభిన్న ప్రతిభావం తుల సమైక్య సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బ నర్సారెడ్డి మంగళవారం మండల అభివృద్ధి అధికారి జయశ్రీతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. సుబ్బ నరసారెడ్డి మాట్లాడుతూ మండలంలో నోటీసులు అందుకున్న విభిన్న ప్రతిభా వంతుల వివరాలను సేకరించి ఎంపిడిఒ ద్వారా పున: పరిశీలనకు సచివాలయాల ద్వారా దరఖాస్తు సేకరించవలసిందిగా కోరారు. అనంతరం ఎంపిడిఒ జయశ్రీ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సచివాలయ పరిధిలో నోటీసులు అందిన వారి వివరాలను సేకరించి పున పరిశీలనకు ప్రభుత్వానికి వివరాలను అందించడం జరుగుతుందని, ప్రభుత్వం మరల నిర్ణయించిన తేదీని వారికి తెలియజేసి మరల పెన్షన్ అందించేందుకు మా వంతు సహకారాలు అందిస్తామని తెలిపారు.



ఎంపిడిఒతో మాట్లాడుతున్న సుబ్బనర్సారెడ్డి

శిథిలావస్థకు చేరిన పశు వైద్యశాల

పశువైద్యశాల

ఎప్పుడు కూలుతుందోనని ఆందోళనలో సిబ్బంది

భయం..భయంగానే విధులు నిర్వహణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణ కేంద్రంలోని సుంకు వెంకటా చలమయ్య ప్రభుత్వ పశువైద్యశాల శిథిలాస్థకు చేరుకుంది. నాలుగు దశాబ్దాల క్రితం సుంకు బలరామ్ పశు వైద్యశాలకు భూమి విరాళం ఇవ్వడంతోపాటు భవనం కూడా నిర్మించి 1991 సంవత్సరంలో జలగం ప్రసాద్ రావు (చిన్నతరహాపరిశ్రమ మంత్రి), కుతూహలమ్మ (వైద్యశాఖమంత్రి) అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు నరసిం గరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఈ భవనం కూలేందుకు సిద్ధంగా ఉంది. వైద్యం కోసం వచ్చే పశువులకు సరైన సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. పశువులకు వైద్యం అందించడానికి ఏర్పాటు చేసిన షెడ్డు పైకప్పు రేకులు పగిలిపోయి ఇబ్బందికరంగా మారింది. వైద్యం కోసం వచ్చే పశువులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వైద్యం అందించాల్సి వస్తోంది. పశు వైద్యశాలలో మౌల్డింగ్, గోడలు బీటలు వారి కూలిపోతుందన్న భయంతో కార్యాలయం సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి ఆవరణంలో పశువులు కోసం నీటితొట్లు కూడా లేవని పలువురు రైతులు వాపోతున్నారు .అధికారులు వెంటనే స్పందించి వైద్యశాలను మరమ్మతులు చేసి పాడి రైతులకు అందుబాటులోకి తీసుకురావాల్సి ఉందని పలువురు ప్రజలు కోరుతున్నారు.

పెచ్చులూడిన పైకప్పు

రోడ్డు సమస్యకు పరిష్కారం

రోడ్డు మార్గాన్ని చూపిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలోని సుండుపల్లి గ్రామపంచాయతీలో ఏగువ మాలపల్లెలో పోచంపల్లి దారి సమస్యను సామరస్యంగా పరిష్కరించినట్లు ఆ ఊరి గ్రామ పెద్దలు, ప్రజా సంఘాల అధ్యక్షులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుంచి పోచంపల్లి, ఎగువ మాలపల్లి గ్రామ ప్రజలు దారి లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రజల సమస్యను ప్రజాప్రతినిధులు, అధికా రుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని అన్నారు. గ్రామ ప్రజలు , గ్రామ పెద్ద ద్వారా దారి సమస్యలకు పరిష్కారం అయ్యిందని అన్నారు. గ్రామానికి చెందిన బండి శ్రీనివాసులుకు చెందిన స్థలంలో పది అడు గులు ప్రజల కోసం దానంగా రోడ్డును వదిలారని అన్నారు. దారి సమస్య పరిష్కారాం కావడంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎంపిపి, జడ్‌పిటిసి మండల గ్రాంట్ ఎంపిడిఒ నిధులు నుంచి గ్రామంలో సిసి రోడ్డును ఏర్పాటు చేస్తే ఎలాంటి సమస్యలు ఉండవని అన్నారు. గ్రామంలో దాదాపు వంద కుటుంబాలు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు స్పందించి సిసి రోడ్లను మంజూరు చేసి సహకరించాలని వారు కోరారు.

హోంగార్డు కుటుంబానికి అండగా ఉంటాం : ఎస్‌పి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హోంగార్డు ఈశ్వర్ నాయక్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడుతెలిపారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఈశ్వర్ నాయక్ సోమవారం సాయంత్రం తన స్వగ్రామం కోటకొండ దిగువ తండా నుండి ద్విచక్ర వాహనం మీద విధులకు వెళుతుండగా.. ముదివేడు క్రాస్ వద్ద రాయచోటి నుండి మదనపల్లి వైపు వెళుతున్న సిమెంట్ లారీ బలంగా వచ్చి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. హోంగార్డు మృతి పట్ల ఎస్‌పి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. విధి నిర్వహణలో హోంగార్డు సిబ్బంది దురదృష్టకర రీతిలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పోలీసు అధికారులు, సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, హోంగార్డులు విచారం వ్యక్తం చేసి మండలంలోని కోటకొండ దిగువ తండా గ్రామంలో వారి స్వగృహంలో ఉన్న ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతుడికి భార్య లక్ష్మిబాయి, కుమారుడు హర్షవర్ధన్, కుమార్తె భవ్య శ్రీ ఉన్నారు. ఆయన దహన సంస్కారాల నిమిత్తం రూ.25 వేలు నగదును ఆయన సతీమణికి అందించారు.

రవికుమార్‌రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి- కలకడ

వైసిపి సీనియర్ నాయకులు కలికిరి మార్కెట్‌యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ బరకం రవికుమార్‌రెడ్డి రాష్ట్ర పంచాయితీ రాజ్ విభాగం కార్యదర్శిగా ఎంపిక కావడంపై పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచం ద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం కోట గుడి బండకు చెందిన బరకం రవికుమార్ రెడ్డి వైసిపిలో కీలకపాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన రాజకీయవేత్తగా పేరు ప్రఖ్యాతలు పొందారని అన్నారు. వీరి కుటుంబం రాజకీయంగా ఎదుగుతూ ప్రజా సేవలకే అంకితం అనడానికి రవికుమార్‌రెడ్డి భార్య సర్పంచ్‌గా ఉండడమే నిదర్శనం అన్నారు. పార్టీని ఒక తాటిపై నిలబెట్టి, కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీకి అన్ని విధాల సేవ చేసిన వ్యక్తిగా పేరుపొందిన రవికుమార్ రెడ్డిని మాజీ సిఎం వై.ఎస్.జగన్ గుర్తించి పదవిని కట్టబెట్టడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. అనంతరం పూలమాలలు దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉన్నవారికి అధిష్టానం మంచి గుర్తింపునిస్తుందని అన్నారు. భవిష్యత్తులో వైసిపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రవికుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

క్రైం కార్నర్

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందా డు. పోలీసుల కథనం మేరకు.. రామసముద్రం మండలం, కనగానిపల్లె పంచాయతీ, చొక్కాండ్ల పల్లికి చెందిన సుబ్రహ్మణ్యం (45) భార్య హేమలత 15 రోజుల క్రితం కుటుంబ సమస్యలపై గొడవ పడి పుట్టింటికి వెళ్ళిపోయింది. పలుమార్లు కాపురానికి పిలిచిన రావకపో వడంతో మనస్థాపానికి గురైన సుబ్రహ్మణ్యం సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమ నించిన కుటుంబ సభ్యులు బాధితున్ని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో ఐసియుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

కుటుంబ కలహాలతో మరో వ్యక్తి..

ప్రజాశక్తి-ములకలచెరువు : మనస్థాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథను మేరకు.. ములకలచెరువు మండలం, చౌడ సముద్రం పంచాయతీ, చెట్లవారిపల్లి చెందిన వెంకటస్వామిరెడ్డి కుమారుడు వంశీకృష్ణారెడ్డి (30) ఎబిఎ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. వ్యవసాయంలో తండ్రికి అండగా ఉంటూ సాయం చేస్తున్నాడు. వ్యవసాయంపై ఆసక్తి చూపి రాణించాలనుకున్నాడు. యువకుడు మనస్తాపం చెంది గత పది రోజుల క్రితం యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం స్థానికంగా ఉన్న ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. చికిత్సల పొందుతూ యువకుడు మంగళవారం మృతి చెందాడు. ములకలచెరువు పోలీస్ స్టేషన్ నమోదు చేసి విచారణ చేపట్టారు.

భవన కార్మికుడు..

మదనపల్లె అర్బన్: కుటుంబ సమస్యలతో భవన నిర్మాణ కార్మికుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి మదనపల్లె మండలంలో జరిగింది. మృతిని కుటుంబ సభ్యుల కథనం మేరకు.. కొత్తపల్లి పంచాయతీ, కొత్తిండ్లుకు చెందిన కటారి రమేష్ (45) భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య ప్రమీల, కుమార్తె అనుష్క, కుమారుడు క్రాంతి ఉన్నారు. మద్యానికి బానిసైన రమేష్ తరచూ భార్య పిల్లలతో గొడవపడేవాడు. ఈ క్రమంలో మద్యం తాగి ఇంటికి వచ్చిన రమేష్ భార్యతో గొడవపడి ఇంట్లోకి వెళ్లి తలుపేసుకున్నాడు. ఎంత సేపటికి తలుపు తీయలేదు. క్రాంతి, చుట్టుపక్కల వారు తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఉరికి వేలాడుతూ ఉన్నాడు. వెంటనే ఉరిని తప్పించి హుటాహుటినస్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించే లోపే మృతి చెందాడు.పోలీసులు విచారణ చేపట్టారు.